సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి.. www.suryaa.com


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com


4PM www.suryaa.com

గురువారం 14-08-2025 పేజీలు: 02


# కూలీ రివ్యూ



సూపర్ స్టార్ రజినీకాంత్, కింగ్ నాగార్జున కలయికలో వచ్చిన సినిమా కూలీ. బాక్స్ ఆఫీస్ దగ్గర ఊహకందని హైప్ తో ఆడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమా ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఏ మేరకు మెప్పించిందో రివ్యూలోకి వెళ్లి తెలుసుకుందాం ! దేవా (రజనీకాంత్) తన టీమ్ తో అజ్ఞాతంలో బ్రతుకుతూ ఉంటాడు. దేవా ప్రాణ స్నేహితుడు రాజశేఖర్ (సత్యరాజ్) చనిపోతాడు. అయితే, రాజశేఖర్ ది సహజ మరణం కాదు అని, హత్య అని దేవా కనిపెడతాడు. ఇంతకీ, రాజజేఖర్ ను హత్య చేసింది ఎవరు ?, అతన్ని పట్టుకోవడానికి దేవా ఏం చేశాడు ?, ఈ మధ్యలో సైమన్ (నాగార్జున) పాత్ర ఏమిటి ?, సైమన్ చేసే బిజినెస్ ఏమిటి ?, ఆ బిజినెస్ ను దేవా ఎలా అరికట్టాడు ?, ఈ క్రమంలో దయాల్ (సౌబిన్ షాహిర్) తో దేవా ట్రాక్ ఏమిటి ?, దయాల్ చేసిన క్రైమ్ కి రాజశేఖర్ మరణానికి ఉన్న సంబంధం ఏమిటి ? అనేది మిగిలిన కథ. దేవాగా సూపర్ స్టార్ రజినీకాంత్ తన అభిమానులను మాత్రం ఉర్రూతలూగించారు. పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు ఎమోషన్స్ తోనూ సూపర్ స్టార్ మెప్పించారు. ముఖ్యంగా తన పాత్ర పరిస్థితులకు తగ్గట్టు వేరియేషన్స్ చూపిస్తూ.. రజినీ నటించిన విధానం ఆకట్టుకుంది. పైగా తన బాడీ లాంగ్వేజ్ తో అలాగే, కొన్ని యాక్షన్ అండ్ ప్లాష్ బ్యాక్ సీక్వెన్స్ స్ లో మరియు తన స్టైలిష్ లుక్స్ తో రజినీకాంత్ చాలా బాగా నటించాడు. విలన్ గా నటించిన నాగార్జున తన పాత్రలో ఆకట్టుకున్నారు. నాగ్ లుక్ కూడా బాగుంది. ఇక అతిధి పాత్రల్లో నటించిన ఉపేంద్ర, అమీర్ ఖాన్ లు కూడా సినిమాకి బాగా ప్లస్ అయ్యారు. మరో కీలక పాత్రలో నటించిన సౌబిన్ షాహిర్ కూడా చాలా బాగా నటించాడు. కూతురి పాత్రలో శ్రుతి హాసన్ ఒదిగిపోయింది. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ బాగుంది. జూనియర్ ఎంజీఆర్, మోనిషా బ్లెస్సీ, రచితా రామ్ లతో పాటు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రల పరిధి మేరకు బాగా నటించారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ రాసుకున్న యాక్షన్ సీన్స్ బాగున్నాయి. అలాగే ఆయన క్యారెక్టర్స్ కూడా బాగున్నాయి. దేవా పాత్రను, ఆ పాత్ర తాలూకు గ్రాఫ్ ను బాగా డిజైన్ చేసుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ అంతే స్థాయిలో ట్రీట్మెంట్ ను రాసుకోలేదు.



ముఖ్యంగా ఆసక్తికరంగా కూలీ కథనాన్ని మాత్రం రాసుకోలేదు. ఈ కూలీ లో కొన్ని సన్నివేశాలు బాగా స్లోగా సాగుతున్న ఫీలింగ్ కలుగుతుంది. పైగా కొన్ని సన్నివేశాలు మినహా ఎక్కడా ఫ్రెష్ నెస్ కనిపించదు. ఫస్ట్ హాఫ్ ను వేగంగా నడిపిన లోకేష్ సెకెండాఫ్ ని మాత్రం మరీ సాగతీశారు. కథనంలో పూర్తి స్థాయిలో ఉత్సుకతను పెంచటంలో లోకేష్ విఫలమయ్యారు. స్క్రీన్ ప్లేను ఇంకా ఆసక్తికరంగా మలిచే అవకాశం ఉన్నపటికీ ఆయన మాత్రం తన శైలిలోనే సినిమాని ముగించారు. ఓవరాల్ గా ఈ కూలీ సినిమాలో బలమైన ఎమోషన్, కాన్ ఫ్లిక్ట్ ఉన్నప్పటికీ, ఆ ఎమోషన్ లో కాన్ ఫ్లిక్ట్ లో ప్రేక్షకుడు ఇన్ వాల్వ్ అయ్యేంతగా.. అవి సరిగ్గా ఎస్టాబ్లిష్మెంట్ అవ్వలేదు. లోకేష్ కనగరాజ్ దర్శకుడిగా ఈ సినిమాకి న్యాయం చేసినా.. రచయితగా మాత్రం పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదు. నిజానికి ఆసక్తికరమైన పాత్రలతో చిత్రాన్ని అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆయన కథనం మీద ఇంకా శ్రద్ధ పెట్టి ఉండాల్సింది. సంగీత దర్శకుడు అనిరుద్ రవిచంద్రన్ అందించిన సంగీతం బాగుంది. ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో నేపధ్య సంగీతం చాలా బాగుంది. గిరీష్ గంగాధరణ్ సినిమాటోగ్రఫీ సినిమాకే హైలెట్ గా నిలుస్తోంది. ప్రతి సన్నివేశాన్ని కెమెరామెన్ బాగా విజువలైజ్ చేశారు. ఎడిటింగ్ బాగున్నప్పటికీ, సెకెండాఫ్ లో కొన్ని సాగతీత సీన్స్ ను ట్రీమ్ చేసి ఉంటే ఇంకా బాగుండేది. సినిమాలోని కళానిధి మారన్ నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి.



మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న

## ఎరువుల పట్టివేత

మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి పొరుగున ఉన్న మహారాష్ట్రకు అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఎరువులను కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. చెన్నూరులోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం నుంచి బొలెరో వాహనంలో డీఏపీ 32 బస్తాలు, 20-20 బస్తాలను మహారాష్ట్రకు తీసుకెళుతుండగా పట్టుకున్నట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. జాతీయ రహదారి నెంబర్ 63 పై గురువారం ఉదయం తనిఖీలు నిర్వహిస్తుండగా ఎరువులను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మహారాష్ట్రకు ఎరువులు తరలి వెళ్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జాతీయ రహదారిపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.



రాబోయే మూడు గంటల్లో

## భారీ వర్షం

### భారత వాతావరణ శాఖ

ఇటీవలే సంభవించిన వరదలకు అతలాకుతలమైన ఉత్తరాఖండ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. రాబోయే మూడు గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్మోరా, బాగేశ్వర్, చమోలీ, చంపావత్, డెహ్రాడూన్, నైనిటాల్, పౌరీ గర్వాల్, పిథోరాఘర్, రుద్ర ప్రయాగ్, టెహ్రీ గర్వాల్, ఉధమ్ సింగ్ నగర్, ఉత్తర కాశీ లోని ఏకాంత ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.



## ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థి ఘన విజయం

ఏపీలో నిన్న జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యింది. వైసీపీకి కంచుకోటగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు టీడీపీ పరమయ్యాయి. గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణా రెడ్డి గెలుపొందారు. తొలి రౌండ్ ముగిసే సరికి ముద్దు కృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ఇరుగంరెడ్డి సుబ్బారెడ్డికి 6, 351 ఓట్లు పోలయ్యాయి. 6, 267 ఓట్ల మెజారిటీతో టీడీపీ గెలుపొందింది.

పులివెందుల..

పులివెందుల జడ్పీటీఎసీ ఉపఎన్నికలో విపక్ష వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉంటూ వస్తున్న పులివెందులలో 30 ఏండ్ల తర్వాత అధికార టీడీపీ జెండా ఎగురవేసింది. ఘర్షణలు, పోలీసుల పహారా మధ్య సాగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థిపై 6వేల 52 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. టీడీపీ అభ్యర్థి లతారెడ్డికి 6735 ఓట్లు రాగా, వైసీపీ క్యాండిడేట్ హేమంత్ రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. దీంతో 30 ఏండ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ స్థానం టీడీపీ వశమైంది. 2016లో మినహా మిగిలిన ఐదుసార్లు వైఎస్ కుటుంబం నిలబెట్టిన అభ్యర్థులే ఏకగ్రీవం అయ్యారు. 2016లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరఫున నామినేషన్ వేసిన అభ్యర్థి.. అనతరం వైసీపీలో చేరారు. దీంతో బ్యాలెట్ పేపర్లలో సైకిల్ గుర్తు ఉండటంతో ఆ పార్టీకి 2500 ఓట్లు పోలయ్యాయి.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగొద్దు

### ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా విద్యుత్ సమస్య తలెత్తకుండా, లో వోల్టేజీ



సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు

# వార్-2 రివ్యూ

బాలీవుడ్ సహా టాలీవుడ్ నుంచి అవైటెడ్ గా ఉన్న భారీ మల్టీస్టారర్ చిత్రమే "వార్ 2". మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అలాగే హృతిక్ రోషన్ ల కలయికలో చేసిన ఈ సినిమా నేడు గ్రాండ్ గా విడుదల అయ్యింది. ఇక ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం రండి. ఇండియన్ రా ఏజెన్సీలో నిష్ణాతుడైన ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) ఒక కాంట్రాక్ట్ కిల్లర్ గా మారి హత్యలు చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో చైనా, బంగ్లాదేశ్, మయన్మార్, రష్యా, శ్రీలంక వంటి దేశాలు కొన్ని చేరి 'కలి' పేరిట భారత్ పతనాన్ని చూడలాని ప్లాన్ చేస్తారు. ఇందుకు కబీర్ సరైన వాడు అని మెషిన్ అప్పగిస్తారు. మరి భారత్ పట్ల అమితమైన ప్రేమ కలిగిన కబీర్ తన దేశానికే ద్రోహం చేసే పరిస్థితి వచ్చినప్పుడు తనని అడ్డుకోడానికి ఒక సరైన వ్యక్తి కావాలి అలా విక్రమ్ చలపతి (జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. ఇక అక్కడ నుంచి కథ ఎలా మలుపు తిరిగింది. విక్రమ్, కబీర్ మధ్య సంబంధం ఏంటి? భారత్ ప్రధానికి కలి వల్ల పొంచి ఉన్న ముప్పను ఎవరు ఆపారు. ఈ క్రమంలో వింగ్ కమాండర్ కావ్య లుత్ర (కియారా అద్వానీ) పాత్ర ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. వార్ కానీ యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ యాక్షన్ సినిమాల లవర్స్ కి వార్ 2 కూడా యాక్షన్ పరంగా ఒక క్రేజీ యాక్షన్ ట్రీట్ అందిస్తుంది అని చెప్పడంలో సందేహమే లేదు. సినిమా ఆరంభం నుంచే ఒకదాన్ని మించి మరొక యాక్షన్ సీక్వెన్స్ అంతకు మించిన టెక్నీకల్ వాల్యూస్ తో అదిరే లెవెల్లో కనిపిస్తాయి. అలాగే సినిమాలో పలు ట్విస్ట్ లు గాని టర్నింగ్ లు గాని మంచి సర్ప్రైజ్ చేస్తాయి. వీటితో పాటుగా అక్కడక్కడా మంచి ఎమోషనల్ సీన్ లు కూడా బాగున్నాయి. ఇక నటీనటులు విషయానికి వస్తే.. అందరి కళ్ళు ఇద్దరు హీరోస్ మీదే ఉన్నాయి. మరి అంచనాలుకి ఏమాత్రం తీసిపోని విధంగా ఇద్దరు హీరోస్ అదరగొట్టేశారు. ఇద్దరికీ ఉన్న డిఫరెంట్ మైండ్ సెట్ తో అందుకు తగ్గ బాడీ లాంగ్వేజ్ తో అదరగొట్టారు. అయితే వార్ 1 లో హృతిక్ ని చూసాం కానీ ఇందులో మాత్రం తారక్ సర్ప్రైజ్ అని చెప్పాల్సిందే. తన ఇంటెన్స్ నటన, యాటిట్యూడ్ తన ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తాయి. జై లవకుశ లోని రావన్ లాంటి షేడ్స్, టెంపర్ లో దయా లాంటి లుక్స్ తో కలిపితే ఎలాంటి సాలిడ్ రోల్ వస్తుందో అలాంటి పెర్ఫామెన్స్ ని తను చేసాడు. ఇక అలాగే హృతిక్ తో క్లైమాక్స్ సీక్వెన్స్ లో ఫైట్స్ కానీ ఎమోషనల్ సీన్స్, ఇద్దరిపై బ్రోమాన్స్ సీన్స్ ఆకట్టుకుంటాయి. ఇక మరో హీరో హృతిక్ రోషన్ విషయానికి వస్తే మళ్ళీ హృతిక్ తన మార్క్ ప్రెజెన్స్ తో ఇంప్రెస్ చేసారని చెప్పాలి. తన ఫ్యాన్స్ ఈ ఫ్రాంచైజ్ లో ఎలాగైతే కోరుకుంటున్నారో తను అదే రీతిలో కనిపించి మంచి ట్రీట్ అందించాడు. కొన్ని కొన్ని ఫ్రేమ్స్ లో తన స్క్రీన్ ప్రెజెన్స్ మరింత బాగుంది. అలాగే యాక్షన్ పార్ట్ కూడా అలవోకగా చేసేసాడు. వీటితో పాటుగా ఇద్దరు నడుమ అన్ని సన్నివేశాలు మొత్తం ఇంప్రెస్ చేస్తాయి. ఇంకా కియారా తన లిమిటెడ్ రోల్ బాగా చేసింది. ఫస్టాఫ్ లో మంచి యాక్షన్ సీన్స్ దక్కాయి. వీరితో పాటుగా అసుతోష్ రానా బాగా చేశారు. ఇక సర్ప్రైజ్ నటుడు అనీల్ కపూర్ కూడా బాగానే చేశారు. ఈ సినిమాలో స్ట్రాంగ్ ఎమోషనల్ ఎలిమెంట్స్ ని కోరుకునే వారు కొంచెం డిజప్పాయింట్ అవ్వొచ్చు. ముఖ్యంగా దేశ భక్తికి సంబంధించిన అంశాలు ఒకింత లోపించాయి. ఇద్దరు హీరోస్ నడుమ ఘర్షణ బాగానే ఉంది కాని అందుకు దోహదపడే పరిస్థితులు ఇంకాస్త బలంగా కనిపించి ఉంటే ఇంపాక్ట్ మరోలా ఉండి ఉండేది. అలాగే సినిమాలో మెయిన్ విలన్ కూడా వీక్ గా అనిపిస్తుంది. ఒక కనిపించని విలన్ తో యుద్ధం అంత రంజుగా అనిపించదు. ఇంకా సెకాండఫ్ లో కొంచెం మూమెంట్స్ డల్ అయ్యాయి. క్లైమాక్స్ కి వచ్చేవరకు కూడా కథనం సోసో గా సాగుతుంది. తర్వాత పికప్ అయ్యింది. ఇక కియారా అద్వానీకి మరీ అంత స్కోప్ కనిపించలేదు. అనీల్ కపూర్ రోల్ కూడా మొదట్లో బానే అనిపిస్తుంది కానీ తర్వాత ఫోర్స్డ్ గా ఇరికించిన భావన కలుగక మానదు. అలాగే ఎన్టీఆర్ పాత్రని ఇంకా బాగా డిజైన్ చేయాల్సింది. ఒక రొటీన్ నెగిటివ్ టు పాజిటివ్ రోల్ గా తన పాత్ర ఇది వరకు చూసినట్టే అనిపిస్తుంది. ఇంకా అన్ని యాక్షన్ సీన్స్ పర్వాలేదు కానీ సెకండాఫ్ లో ఓ యాక్షన్ సీన్ మాత్రం చాలా సిల్లీగా అనిపిస్తుంది. హృతిక్ ని తారక్ ఛేజ్ చేసే ఆ సీక్వెన్స్ ఎందుకలా డిజైన్ చేశారో మేకర్స్ కే తెలియాలి.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## భారత్‌పై భారీ సుంకాలు విధించాలన్న ట్రంప్ నిర్ణయంపై జాన్ బోల్టన్ విమర్శలు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌పై భారీగా సుంకాలు విధించడం ఒక పెద్ద వ్యూహాత్మక తప్పిదమని ఆయన మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తుందని, కీలక భాగస్వామి అయిన భారత్‌ను అనవసరంగా రెచ్చగొట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇందులో 25 శాతం కేవలం రష్యా చమురు కొనుగోలుకు జరిమానాగా చేర్చారు. ఈ నిర్ణయాన్ని ట్రంప్ గట్టిగా సమర్థించుకున్నారు. "భారత్ భారీగా రష్యా చమురు కొంటూ, దానిని బహిరంగ మార్కెట్‌లో అమ్మి పెద్ద లాభాలు గడిస్తోంది. రష్యా యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది చనిపోతున్నారనే దానిపై వారికి పట్టింపు లేదు" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆరోపించారు. అయితే, ట్రంప్ తీరును బోల్టన్ తప్పుబట్టారు. ఓ ప్రముఖ భారతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ, "గత 30 రోజులుగా భారత్ పట్ల వైట్ హౌస్ వ్యవహరించిన తీరు చాలా పెద్ద తప్పు. ఇలాంటి పొరపాట్లు జరిగినప్పుడు దెబ్బతిన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని తిరిగి సంపాదించడానికి చాలా సమయం పడుతుంది" అని హెచ్చరించారు. రష్యా నుంచి చైనా కూడా చమురు కొనుగోలు చేస్తున్నప్పటికీ, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా పాకిస్థాన్ విషయాన్ని ప్రస్తావిస్తూ బోల్టన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇటీవల భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో ట్రంప్ జోక్యం చేసుకున్నందుకుగానూ, 2026 నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును సిఫార్సు చేస్తామని పాకిస్థాన్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. "ప్రధాని మోదీకి నాదో సలహా.. ఆయన కూడా ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తే బాగుంటుంది" అని బోల్టన్ చురక అంటించారు. ట్రంప్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై అమెరికాలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందనడానికి బోల్టన్ వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.



## నాగార్జున సాగర్ 26 గేట్లు ఎత్తివేత

నాగార్జున సాగర్‌కు వరద పోటెత్తింది. దీంతో నాగార్జున సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. 26 గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే ద్వారా 1,92,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 589.30 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 309.95 టీఎంసీలుగా ఉంది. సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,74,533 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2,33,041 క్యూసెక్కులుగా ఉంది.

**ఈ జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు..**

రాష్ట్రవ్యాప్తంగా బుధ, గురువారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బుధ, గురువారాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.



## శ్రీశైలం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి

శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు 8 గేట్లను ఎత్తి, దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులు ప్రాజెక్టు వద్ద సందడి చేస్తున్నారు. గేట్ల ద్వారా నీరు ప్రవహిస్తున్న విజువల్స్ అందరినీ మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వాటిని ఆస్వాదిస్తూ సందర్శకులు సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ ఆనందంగా సమయాన్ని గడుపుతున్నారు.



## ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేశాం

### పొంగులేటి

భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేస్తామని చెప్పారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి 10 జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని వివరించారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

## మచైల్ మాత యాత్రలో అపశృతి: 10 మంది భక్తులు మృతి



జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 10 మంది భక్తులు మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్ర మార్గంలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి పంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.



## శ్రీకాకుళం యాసలో ఐటమ్ సాంగ్

రామ్‌చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రానికి రెహమాన్ సంగీతం అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఏ. ఆర్.రెహమాన్ మాత్రమే తన సినిమాకు న్యాయం చేస్తాడని భావించి దర్శకుడు బుచ్చిబాబు ఏరికోరి మరీ తీసుకొచ్చాడు. ఇప్పటికే మంచి ట్యూన్స్ కూడా రెహమాన్ అందించినట్లు బుచ్చి బాబు తెలియజేశాడు. అయితే ఈ సినిమాలో ఓ మాంచి మాస్ ఐటమ్ సాంగ్ కూడా ఉంది. అది శ్రీకాకుళం యాసలో జానపదాన్ని పోలి ఉంటుందని తెలిసింది. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్ స్టోరీ కావడంతో? ఇలాంటి పాటతో అలరించబోతున్నారు. రెహమాన్ తనదైన స్టైల్‌లో ఈ పాటను అందిస్తున్నాడట. ఈ పాట మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించడం ఖాయం.

## నడుమందాలతో పిచ్చెక్కిస్తున్న అమైరా

యంగ్ బ్యూటీ అమైరా దస్తూర్ నెట్టింట మరో గ్లామరస్ ఫొటో షూట్ షేర్ చేసింది. బ్లాక్ డ్రెస్ లో నడుమందాలతో కుర్రకారును ఫిదా చేస్తోంది. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి.అమైరా తెలుగు, హిందీ, పంజాబీ, తమిళ్ చిత్రాలలో నటించి గుర్తింపు తెచ్చుకుంది.సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ కనిపించే ఈ బ్యూటీ తరచూ తన ఫ్యాషన్ సెన్స్ ప్రదర్శిస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.తాజాగా బ్లాక్ డ్రెస్ లో నడుమందాలతో కుర్రకారును ఫిదా చేస్తోంది ఈ బ్యూటీ.అమైరా హిందీలో 'ఇసాక్' తో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత హిందీతో పాటు ఆమె తమిళం, తెలుగు సినిమాలలో కూడా మెరిసింది.2018లో విడుదలైన 'మనసుకు నచ్చింది' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత 'రాజుగాడు' సినిమాలో నటించింది.





## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్

దిందా పోడు రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి తరలిస్తుండగా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కాగజ్‌నగర్ నుంచి సిర్పూర్ టీకి తరలించారు. అక్కడి నుంచి కౌటాలకు తరలిస్తుండగా పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. అడ్డుకున్న నాయకులను పక్కకు చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌటల వైపు తీసుకెళ్లినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : హరీశ్‌రావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కౌటాలా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.